# కూరగాయల కథ

అనగనగనగా ఉల్లిపాయంత ఊరు ఉండేది.

ఆఊరిలో ముల్లంగంత ముసలమ్మ ఉండేది.

ఆ ముసలమ్మ ఒక రోజు పొలం వెళ్తూ ఉంటే,

ఆమెకు వంకాయంత వజ్రం దొరికింది.





ఆ వజ్రాన్ని భద్రంగా పట్టుకొని గుమ్మడి కాయంత గుడిసె కొచ్చింది. దాన్ని బీరకాయంత బీరువాలో దాచింది. ముసలమ్మ వజ్రాన్ని దాచడం కిటికీ లోంచి దొండకాయంత దొంగ చూశాడు.

ముసలమ్మ తిరిగి పొలం వెళ్ళిపోయాక, ఆ దొంగ బీరకాయంత బీరువాను పగులగొట్టి వంకాయంత వజ్రాన్ని దొంగిలించాడు. ఆ దొంగను ముసలమ్మ చూసింది.





వెంటనే పొట్లకాయంత పోలీసుకు వెళ్ళి చెప్పింది. ఆ పోలీసు జీడికాయంత జీపు వేసుకొచ్చి, దొండకాయంత దొంగను పట్టుకొన్నాడు.

ఆ దొంగను జామకాయంత జైలులో పెట్టి, ఆ జైలుకు తాటికాయంత తాళం వేశాడు.

